క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో తహసీల్దార్ ప్రభాకర్

రామాయంపేట(మెదక్): నిజాంపేట తహసీల్దార్‌గా నియమితులైన ప్రభాకర్ గురువారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఆమె నివాసంలో కలిశారు. సక్రమంగా విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయనతో నిజాంపేట బీఆర్‌ఎస్ నాయకుడు, కల్వకుంట సహకార సంఘం చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, సంగు స్వామి, అబ్దుల్, నాగరాజు, రంజిత్‌గౌడ్, తదితరులున్నారు.

ధాన్యం రవాణాకు లారీల ఏర్పాటు



నార్సింగివద్ద లారీని ఆపుతున్న రెవెన్యూ సిబ్బంది

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో లారీల కొరతతో రైస్‌మిల్లులకు ధాన్యం రవాణా నిలిచిపోయింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో తూకానికి సిద్ధంగా ఉంచిన 3,800 ధాన్యం సంచులు వర్షానికి తడిసే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్‌ఐ నర్సింలు సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై లారీలను ఆపి కేంద్రాలకు తరలించారు. ఈ లారీల్లో ధాన్యం లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపిస్తున్నట్లు వీఆర్‌ఏలు తెలిపారు. అవసరమైతే మరికొన్ని లారీలను ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులతో ప్రజాప్రతినిధులు, అధికారులు

వెల్దుర్తి(తూప్రాన్): పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు దస్తారి శివసాయి, సార ఆనంద్, హనుమాద్రి రాజరాజేశ్వరి, హెచ్‌ఎం సాంబయ్య, ఉపాధ్యాయులను ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్‌లు శాలువాతో సన్మానించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ కర్రె వెంకటేశం, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ నాగవర్ధన్, ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ కోసం రామాయంపేటలో చేపడుతున్న దీక్షలు గురువారం 46వ రోజుకు చేరుకున్నాయి. డివిజన్ ప్రకటించే వరకు ఆందోళన కొనసాగిస్తామని అఖిలపక్ష నాయకులు తెలిపారు. దీక్షలకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు మద్దతు ప్రకటించాయి.

వేసవి శిబిరాలతో క్రీడాకారులకు మేలు



క్రీడాకారులతో నాయకులు

తూప్రాన్: క్రీడాకారులు కొత్త అంశాలు నేర్చుకునేందుకు వేసవి శిబిరాలు ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ అన్నారు. జిల్లా యువజన క్రీడా సంస్థ, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో పాల్గొని గురువారం క్రీడాకారులకు టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వేసవిలో మొబైల్ ఫోన్‌కు అలవాటు పడి క్రీడలకు దూరమవుతున్నారని అన్నారు. వేసవి క్రీడా శిక్షణతో శారీరక సామర్థ్యం, దృఢత్వం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడిప్యాక నారాయణ గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బబుల్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్ గౌడ్,శిక్షకుడు శ్యామ్ సుందర్ శర్మ పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జరిగిన భారత అండర్–15 మహిళల జట్టు ఎంపికలో ప్రతిభ కనబరిచి కార్తీకను అభినందించారు.

కల్లాల నిర్మాణం ఎప్పుడో?

- రోడ్లపైనే ధాన్యం ఆరబోత
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- అనుమతులు ఇవ్వాలంటున్న రైతులు



ఝాన్సీలింగాపూర్ శివారులో రైతులు నిర్మించుకున్న కల్లాలు

రామాయంపేట(మెదక్): ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. ధాన్యాన్ని ఆరబెట్టడానికి సరైన స్థలాలు లేక జాతీయ, రాష్ట్ర రహదారులపై పోస్తున్నారు. ఓ వైపు అకాల వర్షాలతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన రైతన్నకు, తడిచిన ధాన్యం ఆరబెట్టుకునేందుకు సరిపడా కల్లాలు లేక ఇక్కట్లు పడుతున్నారు. వ్యవసాయరంగానికి ఊతం అందించేందుకు, పంట ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు కేంద్రం కల్లాల నిర్మాణం చేపట్టిన క్షేత్రస్థాయిలో ముందుకు సాగడంలేదు.

సొంతంగా నిర్మాణం..

పొలాల వద్ద పంట నూర్పిళ్లు, ఆరబెట్టుకునేందుకు ఉపాధి పథకంలో భాగంగా కల్లాలు నిర్మించుకునేందుకు కేంద్రం నాలుగేళ్ల క్రితం అవకాశం కల్పించింది. దీంతో జిల్లాలోని ఆయా మండలాల్లో వందలాది మంది రైతులు సొంత డబ్బులతో కల్లాలను నిర్మించుకున్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ కాగా, మిగతా వారికి 90 శాతం సబ్సిడీ ఇస్తుంది. కాగా లబ్ధిదారులు ముందుగా కల్లాలు నిర్మించుకుంటే తర్వాత వీరి ఖాతాల్లో నిధులు జమ అవుతాయి. నిర్మాణం పూర్తయి ఏళ్ల గడుస్తున్నా డబ్బులు మంజూరు కాకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.

తొలగించిన ఆప్షన్

కాగా ఉపాధి హామీ పథకంలో కొత్త సాఫ్ట్‌వేర్‌లో కల్లాల నిర్మాణాలను సంబంధించి అంశాన్ని తొలగించారు. గతంలో నిర్మించుకున్న వాటికి సంబంధించి నిధులు ఎప్పుడు విడుదలవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో మంజూరైన కల్లాలు చాలా వరకు పనులు పూర్తి కాకపోవడం, కొత్తవి మంజూరు కాకపోవడంతో రైతన్నలకు అవస్థలు తప్పడం లేదు. దీంతో కొత్తగా కల్లాలను నిర్మించుకునేందుకు రైతులు ఆసక్తి చూపడంలేదు.

రోడ్లపైనే ఆరబోత

కల్లాల సదుపాయం లేకపోవడంతో రైతులు జాతీయ, రాష్ట్ర రహదార్లపై కిలోమీటర్ల దూరం వరకు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుపై ధాన్యం ఆరబోతతో రాత్రివేళలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏడాదిలో జిల్లా పరిధిలో చాలామంది ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. మృతుల కటుంబాలకు బాధిత రైతులే నష్టపరిహారం చెల్లించాలని ఇటీవల కోర్టులు ఆదేశించడం మరింత ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కల్లాల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.



రామాయంపేట వద్ద రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

రెండేళ్లుగా డబ్బులు రాలేదు



రెండేళ్ల క్రితం నిర్మించుకున్న కల్లానికి ఇప్పటివరకు నయా పైసా రాలేదు. నిర్మాణం పూర్తయిన వెంటనే డబ్బులు ఇస్తామని, అధికారులు చెప్పినా అది నెరవేరలేదు. ప్రభుత్వం స్పందించి త్వరగా డబ్బులు మంజూరు చేయాలి.

– పెద్దబాగోళ్ల మల్లేశం, రైతు, శివ్వాయపల్లి

అనుమతి ఇవ్వాలి



కల్లం నిర్మాణానికి ఏడాది క్రితమే మెటీరియల్ అంతా సిద్ధం చేసుకున్నా. ఇంతవరకు మంజూరు చేయలేదు. అధికారులను అడిగితే కొత్తవి ఇవ్వడం లేదని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొత్తవాటికి అనుమతి వచ్చేలా చూడాలి.

– అమ్రియానాయక్, తీన్‌నంబర్ తండా, దంతేపల్లి

మంజూరు కావడంలేదు

కొత్త కల్లాలు మంజూరుపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. ప్రస్తుతానికి ఈ పథకంపై ఎలాంటి అప్‌డేట్ లేదు. కొత్త మార్గదర్శకాలు విడుదలైన తర్వాతే కొంత స్పష్టత వస్తుంది. పాతబిల్లులు ఇంకా పెండింగ్ ఉన్నాయి.

– శ్రీనివాస్, డీఆర్డీఓ, మెదక్

నేడు రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాజీపేటలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఉదయం గణపతి పూజ, యంత్ర ప్రతిష్ఠ కలాన్యాసం, ప్రాణ ప్రతిష్ఠ, బలి ప్రధానం, పూర్ణాహుతి, అమ్మవారి శాంతి కల్యాణం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 13న జోగుఎత్తుట, అమ్మవారి ఊరేగింపు, 14న పోచమ్మ బోనాలు, 15న గంగ తెప్ప, 16న పుట్ట ఎల్లమ్మకు ఘటం, బుట్టి బోనాలు, గావు పట్టడంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. ప్రతీరోజు అన్నదాన కార్యక్రమంతో పాటు సమయానుకూలంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

విజేత జట్టుకు బహుమతి ప్రదానం



బహుమతి అందజేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: ధర్మకర్ శ్రీనివాస్ స్మారకర్థం మెదక్ జూనియర్ కళాశాల మైదానంలో బొజ్జ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్ 4లో మీలానో బ్లాస్టర్ జట్టు విజేతగా నిలిచింది. ఐదు రోజులు జరిగిన పోటీల్లో గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మైలానో బ్లాస్టర్ జట్టు విజయం సాధించింది. ప్రైజ్ మనీ రూ.60 వేలు, రన్నరప్ సూఫీ జట్టుకు రూ.40 వేలను మైనంపల్లి సేవా సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అందించారు. సురేందర్ గౌడ్, మహేష్, పరుశురాం పాల్గొన్నారు.

సేల్స్‌మెన్‌పై చర్యలు

సాక్షి ఎఫెక్ట్..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని దండుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు మల్లేష్‌పై దురుసుగా ప్రవర్తించిన సేల్స్‌మెన్ రమేష్‌పై చర్యలు తీసుకున్నట్లు జిల్లా సహకార అధికారి కరుణ తెలిపారు. సాక్షి దినపత్రికలోవచ్చిన 'ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇష్టారాజ్యం' వార్తకు అధికారులు స్పందించారు. రైతు మల్లేష్‌పై దాడి ఘటన కారణాలపై వివరణ కోరగా.. విఫలమయ్యాడని అన్నారు. దీంతో రమేశ్‌ను విధుల నుంచి తొలగించినట్లు ఆమె పేర్కొన్నారు.

'నిరుద్యోగ మార్చ్'కు తరలిన నాయకులు



నర్సాపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



కౌడిపల్లి: తరలివెళుతున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్: సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌కు నర్సాపూర్ నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నియోజకవర్గ కన్వీనర్ మల్లేషగౌడ్, నాయకులు సురేష్, బాల్‌రెడ్డి, బుచ్చేష్ యాదవ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్‌కు తరలివెళ్లారు.

పెద్దశంకరంపేట(మెదక్): బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం సంగారెడ్డి నిరుద్యోగ మార్చ్‌కు తరలివెళ్లారు. మాజీ సర్పంచ్ కాశీరాం, ఆర్.సాయిలు, శ్రీనివాస్, రాజు, సుధాకర్, అంజయ్య, రవి తదితరులున్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీజేపీ నిరుద్యోగ సభకు చిన్నశంకరంపేట నుంచి బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు నందారెడ్డి, సురేష్ గౌడ్ తరలి వెళ్లారు.

'మన బడి' పనులు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మన బడి కింద చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయా శాఖల సిబ్బంది, పాఠశాలల హెచ్‌ఎంలతో ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. గుర్తించిన పనులు పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం నూతన భవనాల్లో బోధన జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న మగ్దుంపూర్, గూడూర్ పాఠశాల భవనాలకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ శైలేష్, డీపీఓ సాయిబాబా, డీఈఓ రాధాకిషన్, మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంఈఓ బుచ్చనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

బీఆర్‌ఎస్ నేతల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన గోమారం గ్రామానికి చెందిన మాధవరెడ్డి, దొంతికి చెందిన పిట్ల సత్యనారాయణ, శివ్వంపేటకు చెందిన వంజరి కొండల్, పోతులబోగూడకు చెందిన శరబయ్య లను గురువారం పరామర్శించారు. ఆయనతో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ప్రణీత్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఇటీవల మృతి చెందిన ఎల్లాగౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. ఆయనతో సర్పంచ్ లింగంగౌడ్, మాజీ సర్పంచ్ మహ్మద్ పాష, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశం, ఉపసర్పంచ్ మాధవి ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాస్

శివ్వంపేట(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని చిన్నగొట్టిముక్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తూకం వేసిన ధాన్యం రైస్‌మిల్స్‌కు త్వరగా తరలించాలని సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ఆయనతో ఐకేపీ ఎంపీఎం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతున్నటుల తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణరెడ్డి పేర్కొన్నారు. గురువారం దండుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేస్తునామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు శ్రీహరిగౌడ్, నవీన్ చారి, నాయకులు వెంకటేష్, గణేష్, లక్ష్మారెడ్డి, నరేన్‌రెడ్డి, రమేష్ తదితరులున్నారు.

పంట కోత ప్రయోగం



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

రామాయంపేట(మెదక్): మండలంలోని దంతేపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ మేరకు అధికారులు గ్రామానికి చెందిన రైతు సుధాకర్‌రావు పంట చేనిలో ఈ ప్రయోగం నిర్వహించినట్లు తెలిపారు. 5.5 మీటర్ల మేర పొలం కోసి ప్రయోగంలొ 12.750 కిలోల మేర ధాన్యం వచ్చిందని పేర్కొన్నారు.

15 నుంచి సీఎం కప్ పోటీలు



వెల్దుర్తి(తూప్రాన్): సమీక్షిస్తున్న ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ తదితరులు

అల్లాదుర్గం(మెదక్): సీఎం కప్ పోటీలను ఈ నెల 15 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్ తెలిపారు. గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ..క్రీడాకారులు ఈ నెల 14 లోగా మండల విద్యాధికార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 15న వాలీబాల్, 16న కబడ్డీ, 17న అథ్లెటిక్ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సయ్యద్, కాశీనాథ్, సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ దశరత్ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): ఈ నెల 15నుండి 17 వరకు నిర్వహించే సీఎం కప్ పోటీలపై ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్, ఎంపీడీఓ ఆనందమేరీ, ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్, తహశీల్దార్ లక్ష్మణ బాబు, పీఈటీ మంజులత పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): పోటీలపై వెల్దుర్తిలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీ డీఓ వెంకటలక్ష్మమ్మ, ఎస్‌ఐ మధుసూధన్‌గౌడ్, హెచ్ ఎం సాంబయ్య, పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్, పీఈటీ కమల, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశం పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలో నిర్వహించే సీఎం కప్ పోటీలకు చైర్మన్‌గా ఎంపీపీ, తహసీల్దార్, జెడ్పీటీసీ, ఎంపీడీఓ, ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి ఎంఈఓ, పీఈటీలను కమిటీ మెంబర్స్‌గా నియమించినట్లు ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు తెలిపారు.

పెద్దశంకరంపేట(మెదక్): సీఎం కప్ వివరాలకు కోసం క్రీడాకారులు 9603353803 నంబర్‌లో సంప్రదించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ తెలిపారు. గురువారం నిర్వహించిన సమీక్షలో ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, మండల అధ్యక్షుడు మురళీపంతులు, పీడీ నాగరాజు, పీఈటీలు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): జెడ్పీహెచ్ఎస్‌లో మైదానంలో నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనేవారు ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ చిందం సబిత తెలిపారు.

మెదక్ మున్సిపాలిటీ: సీఎం కప్ పోటీలను పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీ రాంసాగర్ తెలిపారు. పూర్తి వివరాలకు 9912542179 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ విగ్రహ ప్రతిష్ఠకు రానున్న మంత్రి

తూప్రాన్: మండలంలోని ఇస్లాంపూర్ సమీపంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠకు దేవదాయశాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరవుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మధుసుధనానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీసీదారామ లక్ష్మణ సమేత హనుమత్, శ్రీభవానీదేవి, నవగ్రహ మంత్ర సహిత విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ, 108 కలశాలతో మహాకుంభాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

◆ ఆర్థికసాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రానికి చెందిన గొండస్వామి కూతురు వివాహానికి జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా గురువారం రూ.10వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. చెన్నాపూర్‌లో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న గుమ్మల పెంటమ్మ, చాకలి రాములుకు చికిత్స నిమిత్తం రూ.5వేల సాయం అందజేశాడు. ఆయనతో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, భారతి, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లి గ్రామానికి చెందిన బెండి లక్ష్మీ కూతురు మైత్రి వివాహానికి చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శోభనర్సింగారావు, వెంకటయ్య, నాగరాజు, శేఖర్, గొల్ల మల్లయ్య, క్రిష్ణగౌడ్, అంజయ్య, నర్సింగారావ్, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): తనతో పాటు చదువుకున్న మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థికసాయం అందించారు. కౌడిపల్లికి చెందిన హన్మగౌని నగేష్‌గౌడ్ ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్రులు మృతుడి కుటుంబానికి రూ.10వేలు సాయం అందించారు. కార్యక్రమంలో నవీన్, సందీప్, మహేష్, మురళీ, మల్లికార్జున్‌గౌడ్, గిరి, ధన్‌రాజ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

◆ విద్య, ఉపాధి కల్పనకు కృషి

శివ్వంపేట(నర్సాపూర్): పేద కుటుంబాలకు చెందిన వారికి విద్య, ఉపాధి కల్పనకు సాయం చేస్తానని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ అన్నారు. శివ్వంపేటకు చెందిన పంచాయతీ కార్మికురాలు వసంత కూతురు ప్రవళికకు గురువారం కుట్టు మిషన్ అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్, పోచగౌడ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

◆ సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మండలంలోని సికింద్లాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో గురువారం కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, పార్వతిసత్యం, అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణి, వైస్‌ఎంపీపీ అందే ఇందిరా గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఉజ్వల రాణి, డాక్టర్ సౌజన్య, ఆర్థోమెటిక్ సాగర్, ప్రశాంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ కార్యదర్శి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు రాజేష్, సత్తయ్య, బాపురెడ్డి, బిక్షపతి రెడ్డి, ఏఎన్‌ఎంలు అరుణ, అంజలి, కళ్యాణి, ఆశా వర్కర్లు పద్మ, పావని, అంగన్వాడీ టీచర్లు రాజమణి, లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

◆ షూటింగ్ సందడి

చేగుంట(తూప్రాన్): మండలంలోని పోతాన్‌పల్లిలో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. నూతనంగా నిర్మిస్తున్న అమరావతి చిత్రం పాట కోసం పోతాన్‌పల్లి చెరువు శివారులో గురువారం షూటింగ్ నిర్వహించారు. నృత్య దర్శకుడు గణేష్ మాస్టర్‌తో చిత్ర యూనిట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

◆ మానిక్‌ప్రభు ఉత్సవాలు ప్రారంభం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని మక్తలక్ష్మాపూర్ గ్రామంలో మానిక్‌ప్రభు జాతర ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సర్పంచ్ కవిత తెలిపారు. శుక్రవారం బండ్ల ఊరేగింపు, శనివారం కుస్తీ పోటీలు, ప్రత్యేక పూజలు ఉంటాయని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ ఆలయ నిర్మాణానికి విరాళం

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లిలో నిర్మిస్తున్న భక్త మార్కండేయ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎర్ల శేఖర్ రూ.51 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, పెంటేష్, భూమా గౌడ్, వెంకటేష్, నాగరాజ్ నరేష్ పాల్గొన్నారు.

◆ ఆర్డీఓకు వినతి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ఎల్లారెడ్డి కుంటలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయించాలని గ్రామస్తులు కోరారు. గురువారం ఆర్డీఓ శ్యాం ప్రకాష్‌ను, తహసీల్దార్ భిక్షపతిని కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేనంబర్ 494లో 4.14ఎకరాల స్థలంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ గుడి కోసం పనులు ప్రారంభించారని, స్థలాన్ని గ్రామ అవసరాలకు ఉపయోగించాలని కోరినట్లు తెలిపారు.

◆ 13, 14తేదీల్లో పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఈ నెల 13, 14 తేదీల్లో విశేష పూజలు నిర్వహించనున్నట్లు వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ గురువారం తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా మానస సరోవరం నుంచి తెచ్చిన జలాలతో 108 కళశాలతో స్వామివారి వద్ద విశేష పూజలు, లక్ష పుష్పార్చన చేపట్టి భక్తులకు తీర్థం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

◆ పనుల నిలిపివేత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయించినట్లు ఎంపీఓ లక్ష్మీనర్సయ్య గురువారం తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్ 51లో ద్వివేక్ అగర్వాల్, హృదయ్ అగర్వాల్‌లు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పరిశ్రమ పనులను నిలిపివేయించినట్లు తెలిపారు. అనుమతులు వచ్చిన తర్వాతే పనులు చేపట్టాలని వారికి సూచించామన్నారు. ఆయనతో వెంట కార్యదర్శి స్వామిగౌడ్, సిబ్బంది ఉన్నారు.

◆ సన్మానం

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటర్‌లో 474 మార్కులు సాధించిన గవ్వలపల్లి తండాకు చెందిన కాత్రోత్ చిట్టిని గురువారం రామాయంపేట ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, సర్పంచ్ యాదవరావు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు బాబురావు పాల్గొన్నారు.

◆ మహిళలు స్వయంకృషితో ఎదగాలి



మనోహరాబాద్(తూప్రాన్): తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక వృద్ధికి కృషి చేస్తుందని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన తాడేపు భాగ్యమ్మ డీఆర్డీఏ ఆధ్వర్యంలో బ్యాంకు రుణంతో ఏర్పాటు చేసుకున్న కిరాణషాపును గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, సీసీ కృష్ణవేణి, ఆత్మకమిటీ డైరెక్టర్ రేణుక, నాయకులు రావెళ్ళి కృష్ణ, మహేందర్, దశరథ, కృష్ణ, నవీన్ శర్మ, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.